మసీదు వద్ద ముస్లింలను ఆత్మీయంగా పలుకరిస్తున్న ఎంపీ నామా

## ఖమ్మంలో ఎంపీ నామా పర్యటన

మామిళ్లగూడెం, ఏప్రిల్ 8: ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు నగరంలో సోమవారం పర్యటించారు. ఖిల్లాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ముస్లింలు హాజరయ్యారు. అనంతరం మసీదులో నమాజుకు వెళ్లిన నామాను ముస్లింలు ఆప్యాయంగా పలుకరించారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లోనూ తన విజయానికి సహకరించాలని కోరారు. అందుకు వారు స్పందిస్తూ.. గత ఎన్నికల మాదిరిగానే ఈ ఎన్నికల్లో కూడా అధిక మెజార్టీ అందిస్తామని అన్నారు. తరువాత అక్కడే జరిగే ఇఫ్తార్ విందులో నామా పాల్గొని ముస్లింలకు భోజనం వడ్డించారు. తొలుత ఎంపీ నామా.. ఖమ్మం ఏఎంసీ కార్మిక సంఘం నాయకుడు నున్నా మాధవరావును స్వగృహానికి వెళ్లి కలిశారు. ఈ ఎన్నికల్లో వ్యాపార వర్గాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తుందని వ్యాపార ప్రముఖులు ఈ సందర్భంగా నామాకు హామీ ఇచ్చారు. ఆ తర్వాత ప్రముఖ వైద్యుడు గోపీనాథ్‌ను అతడి స్వగృహంలో మర్యాద పూర్వకంగా సమావేశమయ్యారు. బీఆర్‌ఎస్ మైనార్టీ విభాగం నాయకులు, నామా సేవా సమితి బాధ్యులు తాజుద్దీన్, తౌశిఫ్, ఫిరోజ్, అప్సర్, ఇజహర్, షారుఖ్, నజామోద్దీన్, తాళ్లూరి జీవన్, రాజేశ్, చీకటి రాంబాబు, కృష్ణప్రసాద్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## ‘విజిబుల్ పోలీసింగ్‌తో నేరాల నియంత్రణ’

వాహనదారులను తనిఖీ చేస్తున్న పోలీసులు

మామిళ్లగూడెం, ఏప్రిల్ 8 : చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో విజబుల్ పోలీసింగ్ పటిష్ఠంగా అమలు చేస్తేనే నేరాలు నియంత్రణలో ఉంటాయని, ఈ మేరకు సరిహద్దు రాష్ట్రాల మీదుగా గంజాయి, రేషన్‌బియ్యం, ఇసుక వంటి అక్రమ రవాణాను అరికట్టడానికి వాహన తనిఖీలు ముమ్మరం చేశామని పేర్కొన్నారు.

## ఆర్టీసీ కార్గో ద్వారా రామయ్య తలంబ్రాలు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న డీఎం రాజ్యలక్ష్మి

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 8: భద్రాచలం సీతారామచంద్రస్వామి కల్యాణ తలంబ్రాలు రూ.151లకు ఇంటి వద్దకే ఆర్టీసీ కార్గో ద్వారా అందించనున్నట్లు సత్తుపల్లి డీఎం రాజ్యలక్ష్మి తెలిపారు. శ్రీసీతారాముల కల్యాణోత్సవ పోస్టర్‌ను ఆమె సోమవారం ఆవిష్కరించారు. రూ.151 చెల్లించి మొదట బుకింగ్ చేసుకున్న వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు లాజిస్టిక్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్‌కె.మునీర్‌పాషాను 9154298585 నంబర్‌లో సంప్రదించవచ్చని సూచించారు.

## బీఆర్‌ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో అన్నదానం

భోజనం వడ్డిస్తున్న యూత్ నాయకులు

మధిర, ఏప్రిల్ 8: జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు కుమారుడు అభ్యుదయ్ పుట్టినరోజు సందర్భంగా బీఆర్‌ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో ఆదరణ ఫౌండేషన్, మదర్‌థెరిసా మానసిక వికలాంగుల కేంద్రాల్లో సోమవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. యువజన విభాగం నాయకులు కోన నరేందర్‌రెడ్డి, ముత్తవరపు ప్యారీ, అబ్బూరి రామన్, వాల్మీకి పవన్, దిల్, దినేశ్, వేల్పుల శివ, కిట్టు, జీవన్, హనుమంతరావు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 8: మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో పోలీసులు సోమవారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఖమ్మం రూరల్ సీఐ రాజిరెడ్డి ఆధ్వర్యంలో సీఐఎస్‌ఎఫ్ బలగాలు మండలంలోని కొండాపురం, సీతారాంపురం, నర్సింహాపురం, తల్లంపాడు గ్రామాల్లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఎటువంటి ఘర్షణలకు తావులేకుండా పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని సూచించారు. ఎవరైనా అల్లర్లు సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **చిన్నపల్లి సుదీర్**, S/o : వెల్సన్, **వయస్సు** : 21 సం||లు, **నివాసం** : రేమిడిచర్ల గ్రామం, ఎర్రుపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
**షెడ్యూలు ఆస్తి** : ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ మధిర సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా పరిషత్ ఎర్రుపాలెం మండల పరిషత్ రేమిడిచర్ల గ్రామ పంచాయితీ ఏరియాలో రేమిడిచర్ల గ్రామము నందు గల ఇ.నెం. 3-111/2గా గల గృహముతో ఆర్.సి.సి. నిర్మాణ వైశాల్యం చ||అ|| 255.51లు, ఏ.సి.సి. నిర్మాణ వైశాల్యం (టాయిలెట్స్‌తో సహా) చ||అ|| 190.56లు కరంటు మీటరు, నీటిపంపు యుక్తముగా గల మొత్తం స్థల విస్తీర్ణం చ||గ|| 225.86లకు (అసెస్మెంట్ నెం. 343) (రేమిడిచర్ల గ్రామ కంఠములో చేరబడినది). **డాక్యుమెంట్ నెం.948/2024** గల ఆస్తికి సరిహద్దులు : **తూర్పు**: దేవరకొండ విశ్రాంతమ్మ గారి స్థలం, **దక్షిణం** : గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర** : కలపాల పద్మ గారి స్థలం, **ఉత్తరం** : కలపాల కమలమ్మ గారి ఇల్లు.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

## ‘కంటి చూపుపై జాగ్రత్త వహించాలి’

ముదిగొండ, ఏప్రిల్ 8: అంగన్‌వాడీ సిబ్బంది కంటి చూపుపై జాగ్రత్తలు వహించాలని సీడీపీవో చావా కమలప్రియ సూచించారు. వాసన్ ఐ కేర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన కంటి పరీక్ష శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుతం చిన్న వయస్సు వారికి సైతం కంటి చూపు సమస్యలు వస్తున్నాయని అన్నారు. జాగ్రత్తలు వహించడం ద్వారా ఆ సమస్యలను అధిగమించవచ్చని అన్నారు. అంగన్‌వాడీ సిబ్బందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైనా సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

# ‘ప్రేరణ’తో ప్రయాణం

- పూర్తయిన పాఠశాల స్థాయి విద్యార్థుల ఎంపికలు
- 86 స్కూళ్ల నుంచి 142 మంది జిల్లాస్థాయికి..
- రేపు నవోదయ పాలేరులో జిల్లాస్థాయి పోటీలు

స్కూల్ స్థాయిలో పరీక్షలు రాస్తున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 8 : కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ‘ప్రేరణ’కు ఎంపికైన విద్యార్థులను ప్రతి ఏడాది గుజరాత్‌లోని వాద్‌నగర్ పరిసర ప్రాంతాల్లో పురావస్తు, చారిత్రక కట్టడాలకు తీసుకెళ్తారు. వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు అక్కడికి వస్తారు. ఇతర రాష్ట్రాల జీవన శైలి, సంస్కృతి, సంప్రదాయాలు తెలుస్తాయి. చంద్రుడిపై చంద్రయాన్ ల్యాండింగ్ నుంచి పలు విషయాలపై అవగాహన కల్పిస్తారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, త్రీడి ప్రింటింగ్, నాయకత్వ లక్షణాలు, భిన్నత్వంలో ఏకత్వం, యోగా, ధైర్య సాహసాలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారు.

**9, 10, ఇంటర్ విద్యార్థులు అర్హులు..**

వేసవి సెలవుల్లో విద్యార్థుల మేథస్సుకు పదునుపెట్టి సృజనాత్మకతను వెలికితీసేలా కేంద్ర ప్రభుత్వం ప్రేరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 2024-25 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే 9, 10వ, ఇంటర్ విద్యార్థులు అర్హులుగా ప్రకటించారు. ఈ మేరకు ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించారు. ఈక్రమంలో పాఠశాలస్థాయిలో వికసితభారత్, సమాజం దేశం అభివృద్ధిలో నా పాత్ర అంశాలపై వ్యాసరచన, పెయింటింగ్, ఉపన్యాస పోటీలు నిర్వహించి మెరిట్ ఆధారంగా జిల్లా స్థాయికి ప్రతి పాఠశాల నుంచి ఒక బాలుడు, ఒక బాలికను ఎంపిక చేశారు. వీరినుంచి ఇద్దరు విద్యార్థులను జిల్లా తరపున ఎంపిక చేయనున్నారు. ప్రేరణకు ఎంపికైన విద్యార్థులకు గుజరాత్ వాద్‌నగర్‌లోని వెర్నాక్యులర్ పాఠశాలలో వారంరోజులు శిక్షణ ఇవ్వనున్నారు.

**ఉత్సవం ఇలా...**

జిల్లాలో గుర్తింపుపొందిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పాఠశాలస్థాయి, జిల్లాస్థాయి ప్రేరణ ఉత్సవం నిర్వహిస్తున్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో 9 నుంచి 12 వరకు చదివే విద్యార్థులు ఈ ఉత్సవంలో పాల్గొనేందుకు అర్హులు. ఇప్పటికే పాఠశాలస్థాయి ఎంపిక పూర్తి చేశారు. వీరికి ఈ నెల 10న వికసిత భారతం, సమాజానికి దేశానికి నా యొక్క చేయూత అనే అంశాలపై పోటీ నిర్వహించనున్నారు. నోడల్ అధికారి, ప్రిన్సిపాల్ నవోదయ విద్యాలయం పర్యవేక్షణలో పోటీలు జరుగనున్నాయి. జిల్లా వ్యాప్తంగా 142మంది ఎంపికయ్యారు. వీరిలో 30 మంది విద్యార్థులను వ్యక్తిగత ఇంటర్వ్యూకు ఎంపిక చేస్తారు. వీరిలో నుంచి ఇద్దరిని జిల్లా తరపున ఎంపిక చేస్తారు.

### విద్యార్థులకు మంచి అవకాశం

కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రేరణ కార్యక్రమం విద్యార్థులకు మంచి అవకాశం. జిల్లా నుంచి ఇద్దరు విద్యార్థులు ప్రేరణకు ఎంపికవుతారు. వీరికి వారంరోజులపాటు గుజరాత్ వాద్‌నగర్‌లో శిక్షణ ఇస్తారు. పురావస్తు, చారిత్రక కట్టడాలు చూసే అవకాశం ఉంటుంది.

**– సోమశేఖరశర్మ, డీఈవో**

# కొత్త సంవత్సరంలో అంతా మంచి జరగాలి

**ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం, ఏప్రిల్ 8: తెలుగువారి కొత్త ఏడాది శ్రీ క్రోధి నామ సంవత్సరంలో అంతా మంచి జరగాలని, రాష్ట్రంతోపాటు దేశం అభివృద్ధి దిశగా పయనించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మంలోని ఎస్‌ఆర్ కన్వెన్షన్‌లో జిల్లా ధూప, దీప నివేదన అర్చక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీ క్రోధి నామ సంవత్సర నూతన పంచాంగాన్ని ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అర్చకుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అర్చకులు మంత్రి పొంగులేటిని సత్కరించారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నేత బొర్రా రాజశేఖర్, ధూప, దీప నివేదన అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు మునగలేటి రమేష్ శర్మ, ప్రసాదశర్మ, ఫణికుమారశర్మ, రామకృష్ణశాస్త్రి, ఇంగువ సంగమేశ్వర శర్మ, ఉదయ్ పాల్గొన్నారు.

**రైతుల సంక్షేమమే ధ్యేయం**

వైరా టౌన్, ఏప్రిల్ 8: రైతులు, పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆయన సోమవారం మండలంలో పర్యటించారు. వైరాలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ సమావేశంలో మాట్లాడారు.

**నివాళి అర్పించిన మంత్రి పొంగులేటి**

పట్టణంలోని బ్రాహ్మణపల్లి 7వ వార్డు కౌన్సిలర్ ఫణితి సైదులు తల్లి వరలక్ష్మి మృతిచెందారు. ఆమె భౌతిక కాయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ సోమవారం సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు.

# లోక్‌సభ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు: కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ గౌతమ్

మామిళ్లగూడెం, ఏప్రిల్ 8: జిల్లాలో లోకసభ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్‌హాల్ నుంచి ఖమ్మం లోకసభ నియోజకవర్గ 7 సెగ్మెంట్ల సహాయ రిటర్నింగ్ అధికారులతో నామినేషన్ సహాయక కేంద్రాల ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్, ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, పోలింగ్ సిబ్బందికి రెండో విడత శిక్షణ, ఓటర్ నమోదు, ఈవీఎం స్ట్రాంగ్‌రూంల ఏర్పాటు, పోలింగ్‌కేంద్రాల్లో వసతుల కల్పనపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన అన్ని పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్‌కేంద్రాల పరిధిలో వీవీపీ ఓటర్లను మార్క్ చేయాలని, వీవీపీ ఓటర్ నమోదు జాబితాలో లేనిచో వెంటనే నమోదుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సెగ్మెంట్లలో ఈవీఎంల భద్రపర్చేందుకు స్ట్రాంగ్‌రూంలు ఏర్పాటు చేయాలని, పోస్టల్ బ్యాలెట్లు భద్రపర్చడానికి మండలస్థాయిలో భద్రతతో కూడిన స్ట్రాంగ్‌రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ యువరాజ్, జడ్పీ సీఈవో వినోద్, డీఆర్డీవో సన్యాసయ్య, జిల్లా ఉపాధికల్పన అధికారి కె.శ్రీరామ్, కలెక్టరేట్ ఏవో అరుణ, పర్యవేక్షకులు మదన్‌గోపాల్, సత్యనారాయణ, మీనన్ పాల్గొన్నారు.

## గోశాలకు దాణా వితరణ

ఖమ్మం వ్యవసాయం, ఏప్రిల్ 8: నగరంలోని స్తంభాద్రి సేవాసమితి ఆధ్వర్యంలో సోమవారం గోశాలకు దాణా వితరణ చేశారు. సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రూ.47 వేల విలువైన దాణాను గొల్లగూడెం సమీపంలోని ఓం శ్రీకృష్ణ గోశాలకు తరలించారు. పెనుగొండ శ్రీనివాసరావు, మల్లేశం పాల్గొన్నారు.

## ‘భగీరథ’ నీరు వృథా

వైరా రూరల్, ఏప్రిల్ 8: అసలే ఇది ఎండాకాలం. భూగర్భ జలం అడుగంటుతున్నది. తాగునీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. ప్రజలు నీటిని చాలా పొదుపుగా, జాగ్రత్తగా వాడుకుంటున్నారు. అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మండలంలోని గరికపాడు గ్రామంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకవడంతో నీరంతా వృథాగా పంట పొలాల్లోకి వెళ్తున్నది. పైప్‌లైన్ల పరిస్థితిని పరిశీలించని, లీకేజీలను అరికట్టలేని అధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు మండిపడుతున్నారు.

# ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరిస్తాం

**మండలాల పర్యటనలో సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి**

ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి/ వేంసూరు, ఏప్రిల్ 8: సత్తుపల్లి మండలం రేజర్ల, వేంసూరు మండలం లింగపాలెం గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను ఎమ్మెల్యే మట్టా రాగమయి సోమవారం కలుసుకున్నారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. వీటిని ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. కూలీలకు మెడికల్ కిట్లు, మజ్జిగ ప్యాకెట్లు, బిస్కెట్లు అందిస్తామన్నారు. కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, వెల్ది జగన్మోహన్‌రావు, నున్నా రంగారావు, మామిళ్లపల్లి వెంకటేశ్వరరావు, ఎర్ర సత్యం, సీపీఐ నాయకులు దండు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ తోఫాల పంపిణీ

వైరా టౌన్, తిరుమలాయపాలెంలో రంజాన్ తోఫాలు పంపిణీ చేస్తున్న వివిధ సంస్థల బాధ్యులు

వైరా టౌన్/ సత్తుపల్లి టౌన్/ తిరుమలాయపాలెం, ఏప్రిల్ 8: రంజాన్ పండుగల సందర్భంగా వైరా, సత్తుపల్లి, తిరుమలాయపాలెం మండలాల్లో పలు సంఘాలు, సంస్థల ఆధ్వర్యంలో ముస్లింలకు సోమవారం రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. వైరాలో హజరత్ అలి ఇబ్నే అబీ తాలిబ్ మసీద్ యూత్ కమిటీ సభ్యులు, సత్తుపల్లిలో ఎమ్మెల్యే మట్టా రాగమయి-దయానంద్ దంపతులు, తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాల్లో మదార్‌సాబ్ చారిటబుల్ ట్రస్ట్ బాధ్యులు రంజాన్ కిట్లను పలువురు ముస్లింలకు అందజేశారు.

## విద్యాసంస్థల్లో ఉగాది, రంజాన్ వేడుకలు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 8: నగరంలోని ప్రైవేట్ పాఠశాలల్లో రంజాన్, ఉగాది వేడుకలను సోమవారం నిర్వహించారు. సర్వజ్ఞ పాఠశాలలో చైర్మన్ నాగేంద్రకుమార్, డైరెక్టర్ నీలిమ, స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, డైరెక్టర్ సుకన్య, రెజొనెన్స్ శ్రీనగర్ పాఠశాలలో చైర్మన్ కొండా శ్రీధర్‌రావు, డైరెక్టర్ కృష్ణవేణి, అభ్యాసన సీబీఎస్‌ఈ పాఠశాలలో డైరక్టర్స్ రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, గొల్లపూడి రాంప్రసాద్, చైతన్య, వైరా ఠాగూర్ విద్యాలయంలో చైర్మన్ వాసిరెడ్డి సునీత తదితరులు పాల్గొన్నారు.

సర్వజ్ఞలో..

రెజొనెన్స్‌లో..

స్మార్ట్‌కిడ్జ్‌లో..

అభ్యాసనలో..

వైరా ఠాగూర్‌లో..

## ఫౌండేషన్ కోర్సులో ఎస్సీ అభ్యర్థులకు శిక్షణ

మామిళ్లగూడెం, ఏప్రిల్ 8: వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఎస్సీ నిరుద్యోగ అభ్యర్థులకు ఖమ్మంలో ఉన్న ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో మూడు నెలల ఫౌండేషన్ కోర్సుకు ఉచితంగా శిక్షణ అందించనున్నట్లు కలెక్టర్ వీపీ గౌతమ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. వివిధ రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలతోపాటు ఈ ఏడాది 9 జూన్ నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమ్స్‌కు కూడా 100 మంది అభ్యర్థులకు రెసిడెన్షియల్ పద్ధతిలో భోజన, వసతితో కూడిన శిక్షణ ఉంటుందని వివరించారు. ఈ అవకాశాన్ని ఎస్సీ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హతలు గల అభ్యర్థులు తమ అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు రెండు ఫొటోలు, ఒక సెట్ జిరాక్స్ కాపీలు తీసుకొని మంగళవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం రాపర్తినగర్ టీఎన్‌జీవో రోడ్ నంబర్ 9లో ఉన్న ఎస్సీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని సూచించారు. మెరిట్ ప్రకారం సీట్లను భర్తీ చేస్తామన్నారు. పూర్తి సమాచారం కోసం 9848494290 నంబరును సంప్రదించాలని కోరారు.

## ‘ఎస్‌బీఐటీ’లో ఇఫ్తార్ విందు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 8: రంజాన్ సందర్భంగా నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాల బాధ్యులు సోమవారం వారి కళాశాలలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పలువురు ముస్లిం సోదరులను ఆహ్వానించి ప్రత్యేక నమాజును ఆచరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరాపై కంట్రోల్ రూం ఏర్పాటు

కంట్రోల్ రూంను ప్రారంభిస్తున్న కమిషనర్

మధిర, ఏప్రిల్ 8: మున్సిపాలిటీలో మంచి నీటి సరఫరా సమస్యలను ప్రజలు కంట్రోల్ రూంకు తెలియజేయాలని మున్సిపల్ కమిషనర్ అహమద్ షఫీఉల్లా తెలిపారు. తాగునీటిని సమస్యల పరిష్కారం కోసం మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూంను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేసవి దృష్ట్యా మున్సిపాలిటీలో తాగు నీటి ఎద్దడి, మంచినీటి సమస్యలు ఏర్పడితే పట్టణ ప్రజలు 9963386850 నంబర్‌కు ఫోన్ చేసి వివరించాలని సూచించారు. అధికారులు నరేశ్‌రెడ్డి, రవీంద్ర, రాము తదితరులు పాల్గొన్నారు.

**సత్తుపల్లిలో..**

సత్తుపల్లి, ఏప్రిల్ 8: పట్టణంలో తాగునీటి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కమిషనర్ రవిబాబు తెలిపారు. పట్టణ ప్రజలు తాగునీటి సమస్యలను 9704671081కు ఫోన్ చేసి చెప్పాలని కోరారు.

## నేడు ఖమ్మం నూతన బిషప్‌కు అభిషేకం

బిషప్ సగిలి ప్రకాశ్

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 8: విశ్వగురువు పోప్ ప్రాన్సిస్ కడప పీఠానికి చెందిన గురువు సగిలి ప్రకాశ్‌కు మంగళవారం ఖమ్మం నూతన పీఠాధిపతిగా అభిషేక మహోత్సవం జరుగనున్నట్లు కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మాథ్యూ వరప్రసాదరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని కరుణగిరి పుణ్యక్షేత్రంలోని కేథడ్రల్ చర్చి ప్రాంగణంలో ఈ వేడుక జరుగనున్నదని చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల పరిధిలో ఉన్న ఆర్‌సీఎం పీఠానికి ఆయన 4వ బిషప్‌గా బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిపారు. వేడుకల్లో పోప్ ప్రతినిధి సెక్రటరీ, ఆంధ్రా, తెలంగాణ, తమిళనాడు సహా అనేక రాష్ట్రాల బిషప్‌లు, పీఠాధిపతులు, ఫాదర్లు, సిస్టర్లు హాజరుకానున్నట్లు వివరించారు.

## ‘ఫైనాన్స్ సంస్థలపై చర్యలు తీసుకోవాలి’

వైరా టౌన్, ఏప్రిల్ 8: పేదలను వేధిస్తున్న ఫైనాన్స్ సంస్థలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జాటోత్ ప్రేమ్‌సింగ్, ఎన్‌వి.రాకేష్ డిమాండ్ చేశారు. వైరాలోని విక్రమ్ భవనంలో సోమవారం జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడారు. నాయకులు జె.భరత్, మోహన్‌రెడ్డి, గండికోట లక్ష్మణ్, మంద సురేష్, మామిడాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల చదువు, ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న బాధ్యులు

వైరా రూరల్, ఏప్రిల్ 8: ప్లాస్టిక్ నిర్మూలన, బాలికల చదువు ప్రాధాన్యంపై రాష్ట్ర వ్యవసాయ కళాశాల విద్యార్థులు సోమవారం మండలంలోని గన్నవరం గ్రామంలో అవగాహన కల్పించారు. ‘గ్రామీణ వ్యవసాయ పని అనుభవం’లో భాగంగా వ్యవసాయ విద్యార్థులు సిద్రతభస్సుమ్, సుష్మిత, జశ్విని, లాస్య పూజిత కలిసి ఈ కార్యక్రమం నిర్వహించారు.

## టీజీపీఏ మండల కమిటీ ఎన్నిక

వైరా టౌన్, ఏప్రిల్ 8: తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్(టీజీపీఏ) మండల కమిటీని సోమవారం వైరాలో జరిగిన సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అధ్యక్షుడిగా యామాల వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శిగా పర్స కవిత, కోశాధికారిగా కాంపెల్లి నాగబాబు, ఉపాధ్యక్షులుగా పమ్మి రాజు, కోటా కిషన్ ప్రసాద్, సంయుక్త కార్యదర్శులుగా గుత్తికొండ ప్రసాద్, రాంబాబు ఎన్నికయ్యారు. రాష్ట్ర, జిల్లా నాయకులు కోట లోకేష్, జిల్లా ముత్యాలరాజు, వరకాల విజయకుమారి, గొల్లమండల శ్రీనివాసరావు, పొట్టపింజర చిట్టిబాబు, ఏర్పుల శ్రీను పాల్గొన్నారు.

## పీజీ ప్రవేశాలపై అవగాహన సదస్సు

విద్యార్థినులకు జ్ఞాపికలు అందిస్తున్న ప్రిన్సిపాల్

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 8: పీజీ ప్రవేశ పరీక్షలపై స్థానిక జేవీఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సును కళాశాల కెరియర్ గైడెన్స్ సెల్ సోమవారం నిర్వహించింది. కళాశాల నుంచి సీపీ గెట్ ద్వారా ర్యాంకులు పొందిన, రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లలో పీజీ సీట్లు సాధించిన వారిని ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ సన్మానించి జ్ఞాపికలను అందించారు. కెరియర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ సిహెచ్.శ్రీధర్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ రామచంద్రరావు, వైస్ ప్రిన్సిపాల్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

పెనుబల్లి, ఏప్రిల్ 8: మండలంలోని వివిధ గ్రామాల్లో యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు సోమవారం ప్రారంభించారు. రైతులు తమ ధాన్యాన్ని ఈ కేంద్రాల్లోనే అమ్మాలని కోరారు.

## భూసార పరీక్షలపై రైతులకు అవగాహన

వైరా రూరల్, ఏప్రిల్ 8: భూసార పరీక్షలపై మండలంలోని గన్నవరంలోగల శీలం కొండారెడ్డి వరి క్షేత్రంలోరైతులకు మండల వ్యవసాయ శాఖ అధికారి పవన్‌కుమార్, విస్తరణ అధికారులు సైదులు, రాజేష్, కీర్తి కలిసి సోమవారం అవగాహన కల్పించారు. మట్టి నమూనాల సేకరణ, భూసార పరీక్షల విధానాన్ని వివరించారు.

## ఎల్లమ్మతల్లికి బోనాలు

ముదిగొండ, ఏప్రిల్ 8: మండలంలోని వనంవారికృష్ణాపురం గ్రామస్తులు సోమవారం ఎల్లమ్మతల్లికి ఘనంగా బోనాలు సమర్పించారు. భక్తులు డప్పు చప్పుల్లు, కోలాటాల కోలాహలం, డీజే శబ్దాల హోరు, పోతురాజు నృత్యాలతో మహిళలు బోనమెత్తి ఊరేగింపుగా అమ్మ వద్దకు తరలివెళ్లి బోనాలు సమర్పించారు. అనంతరం మొక్కులు చెల్లించి చల్లంగా చూడు తల్లీ అంటూ వేడుకున్నారు.